క్లుప్తంగా

టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిక


పార్టీలో చేరిన టీడీపీ నాయకులతో సమన్వయకర్త చిన హనిమిరెడ్డి

మేదరమెట్ల: మండల కేంద్రం కొరిశపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కాలే మాణిక్యరావు, గోలిరమణబాబు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో మద్దుమాల రామచంద్రుడు, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

నేడు పట్టణంలో అభివృద్ధి పనులు ప్రారంభం

చీరాల: చీరాల మున్సిపాలిటీలోని మసీదు సెంటర్‌లో నిధులు రూ.90 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్, శ్లాబు కల్వర్టులు, మురుగునీటి కాలువల అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభోత్సవం చేస్తున్నామని మున్సిపల్ ఏఈ తెలిపారు. అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్‌లు ప్రారంభిస్తారని తెలిపారు. ప్రారంభోత్సవానికి మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని మున్సిపల్ అధికారులు సూచించారు.

కేంద్ర బలగాలతో పోలీసుల మార్చ్

అద్దంకి రూరల్: త్వరలో జరగబోయే ఎన్నికల దృష్ట్యా సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం అద్దంకి వీధుల్లో కేంద్ర బలగాలతో అద్దంకి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మార్చ్ స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి భవాని సెంటర్ మీదుగా తిరిగి స్టేషన్‌కు చేరుకున్నారు. కార్యక్రమంలో సీఐ, ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

చీరాల టౌన్: ఈపూరుపాలెం స్ట్రెయిట్ కట్ కాల్వ వద్ద నుంచి ఈపూరుపాలెం మార్కెట్ సెంటర్, బోయినవారి పాలెం ప్రాంతాల్లో బీఎస్ఎఫ్ బలగాలు, పోలీసు సిబ్బంది, అధికారులు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ ఎన్. సత్యనారాయణ, ఎస్ఐ ఎం శివకుమార్ ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ


చెక్కు అందిస్తున్న మండల కన్వీనర్ శంకర్

బల్లికురవ: ఆపదలో వున్న వారికి చేయూతనిచ్చేందుకు ముఖ్యమంత్రి రిలీఫ్‌ఫండ్ ఎంతో దోహద పడుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ముద్దపాటి శంకర్‌న్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో పాత మల్లాయపాలెం గ్రామానికి చెందిన భాను వెంకట గంగా మణిప్రసాద్, ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురౌగా వైద్య ఖర్చులకు మంజూరైన చెక్కు రూ. 56 వేలను తండ్రికి అందజేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి శక్తి వంచనలేకుండా పనిచేస్తానన్నారు. వ్యక్తిగత పని నిమిత్తం రెండు రోజులు హైదరాబాద్ వెళ్తే ఎల్లో మీడియా తనపై పని కట్టుకుని దుష్ప్రచారం చేసిందన్నారు. కార్యక్రమంలో వల్లాపల్లి సొసైటీ అధ్యక్షుడు మంచాల శ్రీనివాసరెడ్డి, ముక్తేశ్వరం మాజీ సర్పంచ్ కోణుదుల శంకర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ శ్రీనువలి, స్థానిక నేతలు మద్దినేని శివరామరజు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి సైనికుల్లా పనిచేయాలి



సంతమాగులూరు (అద్దంకి రూరల్): వైఎస్సార్ సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని సంతమాగులూరు మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కైపు మహేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెల్లల చెరువుల గ్రామంలో బూత్ కమిటీ సభ్యులు, వలంటీర్లతో మేము సిద్ధం–మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మహేష్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం సంతమాగులూరులోని ఎస్సీ కాలనీలో గడపగడప తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు.

3 కేంద్రాల్లో పది పరీక్షలు

బల్లికురవ: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బల్లికురవ, పెదఅంబడిపూడి, వైదన, ఉన్నత పాఠశాలల్లో మూడు కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు ఎంఈవో 1,2 వస్త్రం నాయక్, రమేష్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నుంచి 27 వరకు జరిగే ఈ పరీక్షలకు బల్లికురవలో 199, పెద అంబడి పూడిలో 113, వైదనలో 269 మంది జంబ్లింగ్ విధానంలో విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు.

తిరుగులేని పార్టీ వైఎస్సార్ సీపీ

- పేదల కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్ సీపీ
- ఘనంగా వైఎస్సార్ సీపీ 14వ వార్షికోత్సవం

చీరాల: స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అనేక రాజకీయ పార్టీలు పుట్టాయి.. అవన్నీ రాజకీయ ప్రయోజనాల కోసమే పనిచేశాయి. 13 ఏళ్ల క్రితం పేద ప్రజల్లో నుంచి పుట్టింది వైఎస్సార్ సీపీ అని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ ఆదేశాలతో మంగళవారం వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం చీరాలలో ఘనంగా నిర్వహించారు. ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా గడియార స్తంభం సెంటర్లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బి.జైసన్‌బాబులు మాట్లాడారు. చంద్రబాబునాయుడు తన మామను వెన్నుపోటు పొడిచి టీడీపీని లాక్కుని పదవులను అనుభవించాడే తప్ప పేదలకు ఎలాంటి సంక్షేమం అందించలేదన్నారు. అదే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల కోసం వైఎస్సార్ సీపీని స్థాపించి వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజలు పడుతున్న కష్ట, నష్టాలను చవిచూసి వైఎస్సార్ సీపీని తిరుగులేని శక్తిగా ఆవిష్కరించారన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఫలాలు మళ్లీ అందాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేయాలని, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సమన్వయకర్త కరణం వెంకటేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి వైష్ణవి, వాణిజ్య విభాగం అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, పార్టీ నాయకులు శిఖా సురేష్, ఆర్‌బీకే వేటపాలెం చైర్మన్ పి.శ్రీనివాసరావు, బి.సుబ్బారావు, అందె కృష్ణ, ఆవుల అశోక్, చిలుకోటి శ్రీను, కోలా శివ, కౌన్సిలర్లు బత్తుల అనీల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంతో సువర్ణాధ్యాయం..

చినగంజాం/యద్దనపూడి/కారంచేడు/మార్టూరు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రమైన చినగంజాంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వాల్మీకి వృద్ధాశ్రమంలో వృద్ధులు, అనాథల ఎదుట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో అక్కల రామకృష్ణారెడ్డి, మహ్మద్‌షా, టీ తిరుపతిరావు, సుబ్బారామరెడ్డి, హేమంత్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సువర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టారని జెడ్పీటీసీ చుండి లక్ష్మీనారాయణమ్మ మంగళవారం మండలంలోని గన్నవరంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లెపోగు అన్నమ్మ, ఎంపీటీసీ గొట్టిపాటి సతీష్ కుమార్, ఆరె హరిబాబు, దేవగిరి సుబ్బారెడ్డి, దేవగిరి కోటిరెడ్డి, నాగిరెడ్డి, షేక్ జాన్‌సైదా, లక్ష్మయ్య, కాకాని రోశయ్య, సామేలు, పల్లెపోగు సీమోను, యోహన్, చలపతి, బాజీ, బుడే, శ్యామ్, పలువురు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చీరాలలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, నాయకులు


విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేస్తున్న సమన్వయకర్త చిన హనిమిరెడ్డి


చినగంజాంలో వృద్ధులకు పండ్లు పంచిపెడుతున్న బ్రహ్మానందరెడ్డి


చీరాల ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న నాయకులు


గన్నవరంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అద్దంకిలో సేవా కార్యక్రమాల నిర్వహణ

అద్దంకి రూరల్: సంక్షేమ పథకాలు, ప్రజల ఆశలే అజెండాగా, కుట్రకు అక్రమ కేసులకు తలొగ్గని మాటతప్పని, మడపతిప్పని నాయకుని విశ్వసనీయతకు ప్రతీక నెలకొల్పిన పార్టీ వైఎస్సార్ సీపీ అని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. మంగళవారం హనిమిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక 19 వవార్డులోని దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాలలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలు అభిమానుల నడుమ కేక్ కోసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో సమన్వయ కర్త పానెం హనిమిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి 13 సంవత్సరాలు నిండి 14వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందన్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, స్థానిక నాయకులు కాకాని రాధకృష్ణమూర్తి, గుజ్జుల జగన్ మోహన్‌రెడ్డి, జజ్జర ఆనందరావు, ఎస్ కొండలు, సోని, జువ్వి రాము, వార్డు కౌన్సిలర్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన వారికి నష్ట పరిహారం

చీరాల టౌన్: వాడరేవు–పిడుగురాళ్ల జాతీయ రహదారి (167–ఏ) నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారాన్ని అందించేందుకు కృషి చేస్తామని చీరాల ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం మండలంలోని ఈపురుపాలెం సచివాలయంలో జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వాడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు నిర్మించనున్న 167ఏ నేషనల్ హైవే నిర్మాణానికి అవసరమైన భూమిలో ఈపురుపాలెం ప్రాంతంలో పట్టా భూమి 52 సెంట్లు, అసైన్డ్ భూమి 7.99 ఎకరాలు, ప్రభుత్వ భూమి 4.46 సెంట్లు భూమి కావాల్సి ఉందన్నారు. వీటిలో తమ ఆధీనంలో ఉన్న భూ యాజమానులు 36 మందికి సంబంధించిన అన్నీ వివరాలు, పాసుపుస్తకం, అడంగళ్, 1బీ రికార్డులతో అర్జీలను అందించాలన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం నష్ట పరిహారాన్ని త్వరగా అందించేందుకు కృషి చేస్తామని, భూములు కోల్పోయిన వారు అధైర్య పడవద్దని ఆర్డీవో సూచించారు. సమావేశంలో తహశీల్దార్ కె.నాసరయ్య, డిప్యూటీ తహశీల్దార్ సురేష్‌బాబు, రీసర్వే డీటీ అర్జున్, మండల సర్వేయర్ ఛార్లెస్, ఆర్ఐ శేఖర్, వీఆర్వోలు, పంచాయితీ సెక్రటరీలు, రైతులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని విధిగా పాటించాలి


పర్చూరులో మాట్లాడుతున్న ఈఆర్వో రవీందర్


చీరాలలో మాట్లాడుతున్న ఆర్డీవో

చీరాల టౌన్: మరో మూడు రోజుల్లో ఎన్నికల నియామవళి అమలులోకి వచ్చే అవకాశం ఉంది.. రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు విధిగా ఎన్నికల నియమావళిని పాటించాలని చీరాల నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం చీరాల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, అదనపు ఎన్నికల అధికారి కె.నాసరయ్య ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో చీరాల ఆర్వో సమావేశాన్ని నిర్వహించారు. అన్నీ రాజకీయ పార్టీలు విధిగా ఈసీ ఆదేశాలు పాటించి నిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. సమావేశంలో డీటీలు సురేష్, రీసర్వే డీటీ అర్జున్, వైఎస్సార్‌సీపీ, బీజేపీ, సీపీఎం, కాంగ్రెస్, జనసేన, బీఎస్పీ పార్టీల నాయకులు ఉన్నారు.

పర్చూరు (చినగంజాం): రాబోయే అసెంబ్లీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వాహణ చేసేందుకు మీడియా సహకారం అవసరం అని బాపట్ల ఆర్డీఓ, పర్చూరు ఈఆర్ఓ గంథం రవీందర్ అన్నారు. మంగళవారం పర్చూరులోని అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపంలో పర్చూరు నియోజక వర్గ పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలతో ఆయన ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా ప్రజలను ఎన్నికల వేళ ప్రజలు తప్పుదోవ పట్టించే సమాచారాన్ని నిలిపివేయాలని, ప్రశాంత వాతవరణంలో పోలింగ్ జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మండలా తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న పాలనతో అందరికీ ఆనందం

మేదరమెట్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజానీకం ఎంతో ఆనందంగా ఉన్నారని.. రానున్న రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తిరిగి జగనన్ననే ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధవగా ఉన్నారని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. కొరిశపాడు మండలంలోని అనమనమూరు గ్రామంలో పల్లెపల్లెకు హనిమిరెడ్డి కార్యక్రమం మంగళవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన హనిమిరెడ్డిని గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని నాయకులతో ఆయన మాట్లాడారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి కులాలు మతాలు తేడా చూడకుండా అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకాలను అందచేస్తున్నారని చెప్పారు. కొరిశపాడు మండలం, అనమనూరు గ్రామంలో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , సెంట్రల్ లైటింగ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి, సర్పంచ్ జంపు హరిబాబు, మండల, నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


పల్లెపల్లెకు హనిమిరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న చిన హనిమిరెడ్డి, భద్రారెడ్డి

ఓటు ఒక వజ్రాయుధం

వేటపాలెం: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ఓటర్లు ఓటు హక్కును సద్వినియోగించుకొని మంచి నాయకులను ఎన్నుకోవాలని ఊరూరా విజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక చిన్నబజారు సెంటర్‌లో గాంధీజీ విగ్రహం వద్ద ఊరూరా జన విజ్ఞానం, అభ్యుదయం, ఎన్నికల విజ్ఞానం, చైతన్య కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు ప్రజాస్వామ్యజ, సమసమాజ స్థాపనకై కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కోటవీరయ్య, పట్టభద్రుల సంఘం అధ్యక్షుడు ప్రతి వెంక సుబ్బారావు పాల్గొన్నారు.


కరపత్రాలు ప్రదర్శిస్తున్న నాయకులు